

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


| సంపుటి : 06<br>సంచిక : 06 | **శ్రీ దత్త జయంతి ప్రత్యేక సంచిక**<br>**<u>నేపథ్యం:</u>**<br>**సర్వ కారణ కారణం** | మార్గశిర పౌర్ణమి<br>December 7, 2022 |
|---|---|---|



| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | ఈ సార్ స్పీచ్ లో "సర్వ కారణ కారణం" - "అల్లా మలిక్" అన్న ఎరుక నిత్య సంఘటనలలో నిలుపోకోవటం ( ప్రాముఖ్యత) మనకు మంచి సంస్కారాలు వచ్చే మార్గం గా చెబుతున్నారు: http://saimastersevatrust.org/Speeches/How%20to%20get%20rid%20of%20Anger.mp3 |
|---|---|


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రీ దత్త స్తవం

దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్తవత్సలం

ప్రపన్నార్తిహరం వందే స్మర్తృగామీ సనో వతు || 1 ||

దీనబంధుం కృపాసింధుం **సర్వకారణ కారణం**

సర్వరక్షాకరం వందే స్మర్తృగామీ సనో వతు || 2 ||

శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణం

నారాయణం విభుం వందే స్మర్తృగామీ సనో వతు || 3 ||

సర్వానర్థహరం దేవం సర్వమంగళ మంగళం

సర్వక్లేశహరం వందే స్మర్తృగామీ సనో వతు || 4 ||

బ్రహ్మణ్యం ధర్మతత్త్వజ్ఞం భక్తకీర్తివివర్ధనం

భక్తాభీష్టప్రదం వందే స్మర్తృగామీ సనో వతు || 5 ||

శోషణం పాపపంకస్య దీపనంజ్ఞానచేతసః


తాపప్రశమనం వందే స్మర్తృగామీ సనో వతు || 6 ||


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సర్వరోగప్రశమనం సర్వపీడానివారణం

ఆపదుద్ధరణం వందే స్మర్తృగామీ సనో వతు || 7 ||

జన్మ సంసారబంధఘ్నం స్వరూపానందదాయకం

నిశ్శ్రేయసవదం వందే స్మర్తృగామీ సనో వతు || 8 ||

జయలాభయసః కామదాతు ర్దత్తస్య హః స్తవం

భోగమోక్షప్రస్యేమం య పఠేత్ సుకృతీ భవేత్ || 9 ||




సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 13 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 19 |
| 4 | సార్ లెటర్లు | 22 |
| 5 | సార్ సత్సంగం | 27 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 32 |


# సంపాదకీయం

## సర్వ కారణ కారణం

ఓం శ్రీ సాయిరాం


నిత్యజీవిత సన్నివేశాలలో మనకు లాభాలాభాలు, మానవమానాలు జరిగే సన్నివేశాల నుండి, ధర్మాచరణలో సఫలం-విఫలం కావడం, ఇష్టా-ఇష్టాలు నెరవేరటం-నెరవేరకపోవటం మొదలైన వాని వరకు కారణాలను వెతకటం, వాటి సానుకూలత కై ఆలోచించటం, మనకు సహజ లక్షణం. చాలా సన్నివేశాలలో కారణాలుగా వ్యక్తులు, పరిస్థితులు, మన సామర్ధ్యాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]


మొదలైనవిగా కనిపిస్తాయి, భావిస్తాము, గుర్తింపబడతాయి. మనకు వివిధ సన్నివేశాలకు-వాని ఫలితాలకుగల కారణాలు వివిధంగా గుర్తింపబడతాయి. వ్యక్తి - వ్యక్తికి కూడా ఈ కారణాలు భిన్నంగా కనిపిస్తాయి. **ఒకే వ్యక్తి విభిన్న సమయాలలో ఒకే సన్నివేశానికి - ఫలితానికి కారణములను భిన్నంగా భావిస్తాము.** నిజానికి మన ఆలోచనలన్నీ ఈ కారణాలను బేరీజు వేయటం, ఎంచటం, మనకు అనుకూలంగా సనివేశాలు ఉండేలా నడుచుకునే యత్నము - దీనితోనే గడిచిపోతూ ఉంటాయి. దేనికీ ప్రాకులాట ? అంటే దు:ఖ నివృత్తికి చేసే ప్రయత్నంగా చెప్పవచ్చు.

అయితే మన ఆలోచనలతో, యత్నం తో చేయవలసినది - ఈ పరిస్థితులను, సన్నివేశాలను మనకు అనుకూలంగా మలచటం కోసమేనా ? జరిగిన, జరగబోయే సన్నివేశాలలో లాభాలాభాలు, మానవమానాలకు కారణాలు “మనకు అనుకూలంగా” మలచడం అవసరమా? అది సాధ్యమేనా? దానితో మనమాశించే దు:ఖ నివృత్తి కలుగుతుందా? ఎంతవరకు ?

ధర్మాచరణ, కార్యసాధనలలో సఫల-విఫలం, ఇష్టా-ఇష్టాలను నెరవేర్చటం-నెరవేర్చుకోకపోవటం మొదలైన వానికి కారణాలు ఎంతవరకు









[redacted]

అంచనా వేయాలి? వేయగలము ? **అసలు ఈ జరిగె సన్నివేశాలన్నింటికి మూల కారణము ఏమిటి ? అట్టి మూల కారణం ఒకటుందా ? ఒక్కటేనా ? దానిని తెలుసుకోవడం మనకు అవసరమా ? తెలుసుకోవడం వల్ల మనకు ఏమి ఉపయోగం - వివిధ కార్య కారణాలను తెలుసుకొవటం కంటే ముఖ్యమా ? దానితో మనమాశించే దు:ఖ నివృత్తి కలుగుతుందా ?**

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు శ్రీ మాస్టారు - సార్ చరిత్రలో లభిస్తాయి. మన ధ్యేయం "ప్రతి సన్నివేశంలో లాభము, పొగడ్త, కీర్తి, సఫలం కావడం మాత్రమే అయితే అది సాధ్యం కాదు" అని శ్రీ మాష్టారు చెబుతారు. ఉదాహరణగా "మైడాస్ కధ లోలా ముట్టింది బంగారం కావడం ఎంత దు:ఖ దాయకమైందో", "కుడి ప్రక్కకే వెళితే శుభం అని చేసే ప్రయాణం ఎంత హాస్యాస్పదమో" అలా ఉంటుందని చెబుతారు.

**అయితే మన ధ్యేయం ఏమిటి ? అంటే "మానావమానాలు, లాభాలాభాలు, సుఖ-దు:ఖాలను, స్వార్ధము ప్రక్కన పెట్టి ధర్మాచరణ సహజ సిద్ధం చేసుకునే అభ్యాసమే" అని, అది సహజ సిద్ధం కావటానికి "కర్మ సుకౌశలము - భావ శుద్ధి" సాధించడం మార్గంగా చెబుతారు.**


అలా సాధిస్తే "ఎప్పుడూ నాయందే మనసు నిలిపి, సంపూర్ణ విశ్వాసంతో ధర్మాన్ని ఎవరు ఆచరిస్తారో వారి రక్షణ భారం సంపూర్ణంగా నేనే వహిస్తాను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

అన్నది అమలులోకి వస్తుంది" అని శ్రీ మాష్టారు ధ్యాన యోగ సర్వస్వంలో చెబుతారు.

ఈ దృష్టితో చూస్తే "ప్రతి సన్నివేశం మనకు అనుకూలంగా ఉండాలి" అని చేసే ఆలోచనలు, అలా అనుకూలంగా అయినా-కాకపోయినా దాని కారణాలు ఎంచడంలోనే, కారణాలుగా ఎవరినో - మనను భావించడంలో చేసే ఆలోచనలు అర్థరహితాలుగా తేలుతాయి.

**శ్రీ మాస్టారు "పరి ప్రశ్న" పుస్తకం లో ఎవరో తనవారు తనను బాధిస్తూ ఉన్నారని విన్నవించుకున్నప్పుడు, మరొకరు మోసం చేశారు అని చెప్పుకున్నప్పుడు దానికి కారణం విశ్లేషిస్తూ "మనకు వారు ఇబ్బంది పెట్టి, లేదా మోసం చేసే పరిస్థితులలో వాళ్ళని ఉంచటం, మనము తప్పించుకోలేని పరిస్థితులలో ఉండటం, ఋణాను బంధాన్ని అనుసరించి - మన ప్రమేయం లేకనే జరగటం వల్లనే, వారు అలా చేయగలుగుతున్నారు. అంటే మన పూర్వ కర్మలే కారణం" అని చెబుతారు. అందుకు వారిని - పరిస్థితులను నిందించుట కాక (సద్గురు శరణాగతి తో) మనను సంస్కరించు కోవటమే మార్గము అని చెబుతారు.**

శ్రీ మాష్టారి భోధామృతంలో మరింత ముందుకు విశ్లేషణచేస్తూ "ఇలా చేసే సంస్కారాలు వారికి కానీ, మనకు కానీ ముందు ఎలా ఏర్పడ్డాయి? దీనికి కారణమైన - ఇప్పటి పరిస్థితులు, పూర్వ ఋణాలు బంధాలైతే, అప్పటి

పరిస్థితులు - ఆ ముందు ఋణానుబంధాలు, వాని వెనకనున్న సంస్కారాలు మొదట ఎలా ఏర్పడ్డాయి? ఆదిలో- అపరాధం ఎవరిది ?” అంటే “సర్వము భగవంతుని నుండి - ఒక మహా చైతన్యంలో నుండే ఉద్భవించినవే అంటే, ఆదిలో అపరాధం ఎవరిది?”, “ఆ భగవంతునిదా ? ఒక్కడే అయి అంతా ఉన్న ఆయనను ఏమీ అనలేము. కాబట్టి మరి ఎవరినీ మన పరిస్థితికి కారణంగా భావించడం, నిందించడం (పొగడటం కూడా) తగదని చెబుతారు.


ఇంటిలో కానీ, ఆఫీసులో కానీ ఎవరైనా, ఏమి అన్నా, మనము విధిగా మనకు ఇష్టం లేనిది, కష్టమైనవి నిర్వహించవలసి వచ్చినా, వారిని మనకంటే అధికులుగా కానీ, సహచరులుగా కానీ నియమించినది ఎవరు? వారి పుణ్య కర్మలు, లేక మన ఋణానుబంధాలే అయితే దీనిని నిర్ణయించినది - దీనికి కారణమైన మన సంస్కారాలకు కారణం? అనేదానికి మరో రీతి శ్రీ మాస్టారు పూజా విధానం లో వివరిస్తారు. **పూజ ఎలాగా చేస్తూ సంకల్పం చెప్పటం ఎందుకు? “మీకు పూజ చేస్తున్నాను, అని భగవంతునకు చెప్పకుంటే స్వీకరించడా?” అని అడిగి “శ్రీ మహావిష్ణురాజ్ఞయా” అని చెప్పే సంకల్పంలో ప్రతి రోజూ పూజలో ఈ సర్వము, ఇప్పటి మనము - మన పరిస్థితులు, సామర్థ్యాలు, మొదలైనవన్నీ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] భాగంగా, శ్వేత వరాహ కల్పంలో, కలియుగంలో, ప్రధమ భాగంలో, జంబుద్వీపంలో, భరతవర్షంలో, భరతఖండంలో, మేరు పర్వత దక్షిణ భాగంలో, ఈ ప్రదేశంలో, ఈ కాలంలో ధర్మాది చతుర్విధ పురుషార్ధాలను సాధించుటకు, ఈ అనంత-విశ్వము కాలము ఎవరిలో భాగమో వారికి పూజ చేస్తున్నాను" అని గుర్తు చేసుకొని, నిలుపుకోవటం కోసం పూజ చేయాలి. జరిగే పరిస్థితులు, మన ఆలోచనల ప్రవాహంలో "ఈ విశ్వమంతా-కాలమంతా ఆ భగవంతునిలో భాగంగా, ఆయన సంకల్పంగా, నియమించి నడిపించబడుతోంది" అన్న స్పృహ లేకుండా, నేను-నాదని రాగద్వేషాలలో దుఃఖంలో జీవిస్తూ గడపకు! ఆ దైవశక్తి, మూలకారణమైన ఆదిశక్తి ఎరుకతో మా బుద్ధిని ప్రచోదనము చేసి ధర్మార్థ పురుషార్ధాలను సాధించే మార్గంలో నడపమనే ప్రార్ధనతో చేయాలి అని చెబుతారు. "సంధ్యా వందనం" లో కూడా చేసేది ఇదే! అని, ఇట్టి దైవ ప్రార్థన - భావశుద్ధి సాధించుటకేనని చెబుతారు.

**అంటే ప్రతి సన్నివేశాన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలనే అసాధ్యమైన భ్రాంతి నుండి విడివడి, ప్రతి సన్నివేశము సఫలము అవ్వాలనే ఆత్రుత మాత్రమే కాక, సఫలము లేదా విఫలము అయితే దానికి గల కారణం, మనము - సాటివారు - పరిస్థితుల్లో అనే పరిమిత కారణాల విచికిత్సలోనే మునిగిపోకుండా, మనకు, ఈ పరిస్థితులు-సన్నివేశాలకు, విశ్వానికీ, దానిని అనాదిగా నియమించి - నడిపించే మహా కారణం వైపు మేలుకొలిపే మహా మంత్రము "సర్వకారణ-కారణం".** అట్టి భగవంతుని ఎరుకే పూజ - ప్రార్థనలో చేయవలసిన సంకల్పం, మన ప్రతి పని

[redacted]

"కర్మ-సుకౌశలం"గా చెయుటకు ఉండవలసిన "భావ-శుద్ధి" అని తెలుపుతారు.


**ఏ సన్నివేశంకు అయినా, ఫలితానికైనా కారణం-వేర్లు వెతుక్కుంటూ వెళితే, పరిస్థితులు-వ్యక్తులు-ఫలితాలు వేరుగా ఉన్న వీటన్నింటినీ, ఈ విధంగా నియమించి నడిపించే మహాశక్తి మనలోని-విశ్వము/ప్రకృతి లో ఆ స్పందన, ప్రేరణ కలిగించే, ఫలితము ప్రసాదించే మహాశక్తి ఆ భగవంతునిగా గుర్తించక తప్పదు. సర్వ కారణాలకు కారణమైన ఆ సద్గురుని అనుక్షణం గుర్తించి, అంతటా ఉన్న భగవంతుని ఎరుకను-గుర్తును బలపరిచే రీతిని నడవటం మనకు (శాశ్వత) తృప్తి-శాంతి, ఆనందం కలిగే మార్గంగా చెబుతారు.**

"ధ్యానయోగసర్వస్వం" లో "సమస్య లు-పరిష్కారాలు" అన్న అధ్యాయంలో **"అంతా భగవంతుడే. అంతా ఆయన సంకల్పం వల్లనే జరుగుతోంది. దీనికి వ్యతిరేకమైన భావం అజ్ఞానం. మాయ వల్ల కలిగినా అది పాపంగా పరిగణింపబడుతుంది. దీని నుంచే అనేక కామ-క్రోధాలు, కోరికలు కలుగుతాయి."** అన్న ఈ భావాన్ని ఎంతో విపులంగా వివరిస్తుంది.

ఆ చాప్టర్ లోనే **"మనం స్వతంత్రం లేని దాని సహస్రాంశ భాగాలము, స్వతంత్రించి ఒకరి దగ్గర ఉండటం కానీ, ఉండలేకపోవటం కానీ చేయలేము. అయితే మనందరం ఎందులో భాగమో దాని సాంగత్యం-రక్షణ గుర్తిస్తే సంతోషం రూపంగా లేకుంటే దుఃఖం దిగులు, భయాల రూపంలో కాపాడుతాయి."** అని చెబుతారు. నిరంతరం మనం ఆ భగవంతునిలో








[redacted]

భాగము, ఆయన సంకల్పం వల్లనే సర్వము జరుగుతోంది, ఆయన అండ మనకు ఎప్పుడూ ఉంది.

శ్వాస రూపంలో, మన బహిరంతరముల లోని జడ (వస్తూ), చైతన్య శక్తి (వ్యక్తి) రూపంలో ఉన్నారు అని గుర్తించు కొకుంటే, మన జేబులో ఉన్న వంద రూపాయల నోటుని చూసుకోకుండా పోయిందని బాధపడితే, మన దుఃఖాన్ని ఎవరు నివృత్తి చేయగలరు ? నేను నిరంతరం నీకు అండగా, నీలోన నేనుగా ఉన్నానని ఆయన ఎరుకపరుస్తూ ఉన్నా గుర్తించక దుఃఖించడం, ఆలోచనలలో, ఆందోళనలలో మునగటం; తండ్రి నేను భరోసా ఇస్తున్నా నన్నా, నమ్మలేని పసివాని ఏడుపు వలే ఎవరు తీర్చగలరు? అని చెబుతారు, మాష్టారి ప్రవచాననలో.


భగవంతుని, సద్గురుని పట్ల అట్టి అవగాహన కలిగే లోగా, మహాత్ములు- ఋషులు - శాస్త్రాలు తెలిపినవి చిత్తశుద్ధితో, విశ్వాసంతో నమ్మి ఆచరించటం, ఆచరించే యత్నించటం, దుఃఖ నివృత్తికి మార్గంగా చెబుతారు. అలా చేయక వ్యర్ధ శ్రామికులుగా జీవితాంతం నిలిచి పోవద్దని, “వార్తాలాపము” వంటి గ్రంధాలలో అనేక కథల రూపంలో చెబుతారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

“సర్వకారణ-కారణ” మైన ఆ సద్గురుని ప్రార్థిద్దాం.

**శ్రీ మాష్టారు-సార్ ల జీవన సంఘటనలలో ఈ “సర్వకారణ-కారణం” అయిన భగవంతుని ఎరుకతో ఎలా నడచుకున్నారో, ఎలా జీవిమ్చారో మచ్చు తునకకు కొన్ని సన్నివేశాలు:**

1. శ్రీ మాష్టారు అనూహ్య కారణాల వాల్ల ఉన్న పళంగా విద్యానగర్ నుండి ఒంగోలు కుటుంబ సమేతంగా రావలసి రాగా, విద్యానగర్ లో ఉన్న వసతులతో సహా 12 సం|| సాధన తో ఏర్పరుచుకున్న సత్సంగము తో సహా ఒంగోలులో లేకున్నా, తనను కాని, పరిస్థితులను కాని, భగవంతుని కానీ నిందించక, మరుపూట ఆహారానికి లేకున్నా, IAS క్వాలిఫై అయిన, మాష్టారు సాయి సేవ తప్ప మరో లౌకిక ప్రయత్నం ఆలోచించక, సాయి ప్రభోదామృతం వంటి జ్ఞాన సుధారసాన్ని లోకానికి అందించారు.

2. శ్రీ సార్ జీవితంలో కూడా ఇంచుమించు ఇదే రీతి కలిచేడులో మొదటి మిద్దె ఇల్లు చక్కటి వసతులతో జీవనము ఏర్పరచు కున్నాక స్వామి ఆయాసం మిషతో గొలగమూడి నివాసానికి ఆదేశం ఇవ్వటం - అన్నివదలి పూరి పాకలో, పాములు తిరిగే పోయ్యిలతో నీటి వంటి కనీస

అవసరాలకు కుటుంబం తో సహా ఇబ్బంది ఉన్నా స్వామి పై పూర్ణ భక్తి - విశ్వాసాలతో, సేవా భావంతో తన జీవితం పండించుకొని ఎందరికో ఆధారము మార్గ దర్శకము అయ్యారు.

**"సర్వ కారణ కారణ మైన" భగవంతుని ఎరోకతో జీవించే వారి జీవనం ఎంత ఫలవంతమో - అద్భుతంగా ఉంటుందో ఈ సన్నివేశాలు మనకు దీప కణికలు.**

## భక్తుల అనుభవాలు

**శ్రీ రామకృష్ణ బట్టు ఇలా చెపుతున్నారు :** మేము చెన్నై మొగలివాక్కం లోని ఒక చిన్న అపార్టుమెంటు లోని స్వంత ఫ్లాట్ లో నివసించే వాళ్ళం. ఒక సంవత్సరం క్రితం, అనగా 2021 మొదట్లో మా ఎదురు ఫ్లాట్ అమ్మకానికి వచ్చింది. అదే సమయం లో మా అత్తగారు "నేను కొంత డబ్బు ఇస్తాను. మా అమ్మాయి (నా భార్య) పేరు మీద ఏదన్నా ఫ్లాట్ తీసుకోండి" అన్నారు. కానీ, నా మనసులో ఎందుకో గాని శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రేరణగా ఆ ఎదురు ఫ్లాట్ కొనవద్దు అని గట్టిగా అనిపించి ఆ ఎదురు ఫ్లాట్ తీసుకోలేదు. వేరే ఎక్కడన్నా చూద్దాం అని, ఎన్ని వెతికినా ఒక్కటీ నచ్చలేదు. ఎక్కడా నచ్చట్లేదు కదా, ఎదురు ఫ్లాట్ తీసుకోమని నా భార్య

[redacted]

ఒత్తిడి చేయసాగింది. సరే ఏదైతే అదయింది అని తీరా ఆ ఓనర్ ని అడిగితే, ఆ ముందు రోజే ఎవరికో అమ్మేశాను అన్నాడు. 2021 జూలై నెలలో ఆ ఫ్లాట్ కొనుక్కున్న కుటుంబం ఆ ఇంట్లో చేరారు. ఇక అప్పటి నుండి మా ఇంట్లో అశాంతి ఎక్కువై పోయింది. వాళ్ళది కొంచెం మొరటు ప్రవర్తన కావటం వల్లనూ, flat maintenance డబ్బులు సమయానికి ఇవ్వకుండా ఆలస్యం చేయటం ద్వారానూ, వాళ్ళకి లేని కార్ పార్కింగ్ లో వాళ్ళు కారు పెట్టడం వంటి అనేక పనుల వల్లనూ నాకు తలనొప్పులు ఎక్కువ అయ్యాయి. ఆ ఎదురింటి వ్యక్తికి తాగుడు అలవాటు ఉండటం, అతను ఒకోసారి ఆ మత్తు లో పెద్దగా అరుస్తూ వాళ్ళ ఇంటిలోని తలుపులు, కిటికీలు, వస్తువులు దబదబా బాదుతూ శబ్దం చేయటం వంటివి మరింత ఇబ్బంది కలిగించాయి. నేను కొనమని అన్నప్పుడు కొనకుండా, చేజేతులా అవకాశం పాడుచేశావు అంటూ నా భార్య కూడా నన్ను మరింత బాధకి గురి చేసింది. మా ఇంట్లో మా ఇద్దరి మధ్యా గొడవలు కూడా తారాస్థాయికి వెళ్లిపోయాయి. దాంతో పిల్లల మనసులు కూడా కలత చెందటం, ఇంట్లో అశాంతి అన్నీ కలిపి నాకు దాదాపు ప్రత్యక్ష నరకంగా కనిపించింది. ఈ బాధలు ఎవరికి చెప్పుకోవాలో కూడా అర్థం అయ్యేది కాదు. ఒకవేళ చెప్పుకున్నా, వాళ్లు చేయగలిగింది కూడా పెద్దగా ఏమీ లేదు. ఈ

విషయంలో ఏమన్నా చేయగలిగింది, చేయాల్సింది ఎవరన్నా ఉంటే అది సర్వసమర్థుడు అయిన నా గురుదేవుడు మాత్రమే అని శ్రీ సార్ కే నా మనసులో బాధ అంతా చెప్పుకునే వాడిని. కానీ పరిస్థితుల్లో వెంటనే పెద్దగా మార్పు ఏమి రాలేదు. దాంతో కోపం వచ్చి "ఎందుకు సార్ నాకు ఇంతటి మానసిక బాధ కలిగించారు. మీరు ఒప్పుకుని ఉంటే, లేదా నన్ను ప్రేరేపించి ఉంటే నేనే ఆ ఎదురు ఫ్లాట్ కొనుక్కునే వాడిని కదా. నాకు ఎందుకు ఇంతటి బాధ కలిగించారు? నేను చేసిన తప్పు ఏమిటి? నాకు కారణం తెలపండి" అని ఆ దేవదేవుణ్ణి వేడుకునే వాడిని.

ఇంతలో మా అబ్బాయి చి|| సాయి షణ్ముఖ్ ని (అప్పుడు టెన్త్ క్లాస్ చదువుతున్నాడు) ఇంటర్మీడియట్ ఎక్కడ చేర్పించాలి అనే ఆలోచన మొదలు అయింది. కొంత ఎంక్వయిరీ చేసిన తరువాత, వాణ్ణి ప్రస్తుతం చదువుతున్న అమృతా విద్యాలయం లోనే ఇంటర్మీడియట్ కూడా కంటిన్యూ చేయించి, KK Nagar లోని FIITJEE సెంటర్లో ట్యూషన్ పెట్టించాలి అని నిర్ణయించాము. కానీ అప్పుడు ఉంటున్న మొగలివాక్కం ఏరియా నుంచి ఆ ట్యూషన్ సెంటర్ కి వెళ్లి రావాలంటే 7+7 =14 km పడుతుంది. అందునా స్కూల్ నుండి మా ఇంటికి 4km వచ్చి, మళ్ళీ అంత దూరం సైకిల్/ఆటో లో కరెక్ట్ టైంకి వెళ్లిరావటం దాదాపుగా అసంభవం అనే

[redacted]

చెప్పాలి. దాంతో స్కూల్ దగ్గరికి ఇల్లు మారితే మంచిది అన్న ఆలోచన వచ్చి వెతకటం, మేము కోరుకున్న పెద్ద గేటెడ్ కమ్యూనిటీ లో ఒక విశాలమైన ఫ్లాట్ దొరకటం, అది కూడా 'స్వామి కృప' పారాయణ అయిన మరుసటి రోజు దొరకటం కేవలం శ్రీ సార్ & అమ్మగారి దయ, సూచనల వల్ల మాత్రమే. ఈ కొత్త ఇంట్లో ఉన్న సదుపాయాలు గానీ, సుఖసంతోషాలు గానీ ఎన్నని చెప్పగలను. ఉదాహరణకు మా పిల్లలు ఇద్దరికీ స్కూలు గేటు మా ఇంటి ప్రక్కనే. అదే మేము గనక, ఆ ఎదురు ఫ్లాట్ కొని ఉన్నట్లయితే, లేదా అక్కడ అంతటి అశాంతి కి గురి అయి ఉండకపోతే, అది మా స్వంత ఇల్లు అనే భావంతో, ఇంత తేలికగా, తొందరగా ఇల్లు మారటానికి సిద్ధపడి ఉండే వాళ్ళం కాదు. దాంతో ఇప్పుడు పొందుతున్న సదుపాయాలు, సుఖాలు, ఆనందాలు పొంది ఉండే వాళ్ళం కాదు. మాకు ఇప్పుడు ఈ రకమైన ఆనందాన్ని ప్రసాదించటానికే, అప్పుడు అంతటి బాధ కలిగించాడేమో స్వామి అనిపిస్తుంది. సర్వ కారణ కారణం అంటే ఇదేనేమో!!


ఈ కథలో కొసమెరుపు ఏమిటంటే ఆ ఎదురు ఫ్లాట్ అమ్మకం విషయంలో స్వార్థం వలన నేను నా స్నేహితుడికి అబద్ధం చెప్పటం అనే నా తప్పే నా బాధలకు కారణం అని శ్రీ సార్ నాకు మనసులో సమాధానం ఇవ్వటం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**ప్రసాద్ ఇలా చెపుతున్నారు:**

- ఒకసారి గొలగమూడికి ట్రైన్ reservation చాలాసేపు ప్రయత్నించినా అవ్వలేదు. ఆ తర్వాత రోజు నా భార్య నాగలక్ష్మి బహిష్టు అయ్యింది. అందువలన గొలగమూడి వెళ్ళలేదు. ఇలా జరుగుతుందనే స్వామి టికెట్ రిజర్వేషన్ కానివ్వలేదు.
- ఒకసారి నాగలక్ష్మి గొలగమూడి reservation bus ticket నాకు చెప్పకుండా cancel చేసింది. నాకు కోపం వచ్చి నాగలక్ష్మి ని బాగా కొట్టాలని ఉన్నా కొట్టలేక నాకు నేనే సార్, మాస్టర్ చెప్పినవి గుర్తు తెచ్చుకుని మనస్సు స్థిమితం చేసుకుందామని ప్రయత్నించినా మనస్సు స్థిమితం అవ్వలేదు. తర్వాత రోజు సార్ కి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పి వాపోయను. సార్ బ్రహ్మం గారి ఎదురు building construction దగ్గర ఉన్న అంత పనిలోనూ నాతో 5 నిమిషాలు మాట్లాడి అలా స్వామి ఎందుకు చేసాడనుకున్నావు ? నీకు ఆయన మీద ఆధారపడటం నేర్పటానికే ! అని చెప్పారు.

**తనకు శ్రీ సార్ సనిధిలో జరిగిన అనుభవాలను సాయి ఇలా పంచుకుంటున్నాడు:**

[redacted]


సాయి సుబ్రహ్మణ్యం బెంగుళురు IISc లో చదివి కాంపస్ ఇంటర్వ్యూ లో General Electric అనే పెద్ద కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. కొద్ది నెలల్లో అనారోగ్య కారణంగా - ఇంకా ముక్యంగా అప్పటి పరిస్థితుల ద్వారా శ్రీ సార్ సూచన అనుసరించి జాబు కు resign చేసి తరువాత - స్వామి చీటీ లను అనుసరించి IISc లో PhD రాకున్న IIT Madras లో phd కి join అయ్యాడు. చూచుటకు లౌకికంగా తగ్గిపోయినట్లున్నా, అనారోగ్యము ఉన్నా శ్రీ సార్ సన్నిధిలో ఎన్నో అనుభవాలు పొందే భాగ్యము కలగటమే కాక phd కూడా అద్భుతంగా complete చేయించారు. PhD తరువాత లోక రీతికి వ్యతిరేకంగా శ్రీ సార్ కృపతో గొలగమూడి లో ఉండే సూచన ఆశీస్సులు ప్రసాదించడంతో 20 వేల రూపాయలకు స్వామి సందేశము ద్వారా సూచించిన చిన్న కలేజి లో జాబు కు join అయ్యాడు. లోకికంగా చూస్తే ఎంతో కోల్పోయినట్లుగా ఈ మార్పులన్నీ కనిపించాయి. కాని సర్వ కారణ కారణ మైన భగవంతుని ఆదేశము అనుసరించే ప్రయత్నము, ఆధారపడే ఇష్టము ఉంటే ఆ విశ్వ విభనకు ఏమైనా సులభ సాధ్యమని తరువాత జీవన సంఘటనలు తెలిపాయి. శ్రీ సార్ పోస్ట్ డాక్టరేట్ కు అప్లై చేయమనటం, అట్టి అవకాసం రావటమే కష్టము అనుకుంటుంటే, స్వామి అనుకుంటే వారంలో రాదా ? అని శ్రీ సార్ అన్న వారం లోపలే France నుండి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

ఇంచుమించు 200 వెల ఫెలోషిప్ తో  పోస్ట్ డాక్టరేట్ సీట్ రావటం జరిగింది. PhD అయిన వెంటనే/ పోస్ట్ doc అవక ముందే అప్లై చేసి ఉంటే IIT లో  Faculty గా సీట్ వచ్చేది,  లేకపోవటం వల్ల ఇంక సాధ్యము కాదు అన్న స్వాభావిక నియమాలు దాటి శ్రీ సార్ సమాధి కి ముందే IIT లో Faculty గా  వచ్చేలా చేశారు. "సర్వ కారణ కారణ" మైన సద్గురు కృపకు అవధులు ఉండవు - ఏదైనా - ఎప్పుడైనా సులభ సాధ్యం, అట్టి సద్గురు ఎరుకతో నడిపించమని ప్రార్థన.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

31-డిసెంబర్-2003

ఉదయం హారతి తర్వాత

- జోడించి చేతులు పాదములపై శిరస్సును వంచితిని - పండరినాథ నా మొర వినమని వేడుకొంటిని

అంటే తల తాకట్టు పెట్టడం అన్నమాట.  ఇదే మాస్టారు చెప్పింది మామూలుగా తాకట్టు (మోర్ట్ గేజ్) పెడితే కొంత వెనక్కు వస్తుంది.  ఇక్కడ మరల వెనక్కు రాదు రాకూడదు. అంటే ఒకసారి తల తాకట్టు పెట్టిన తర్వాత

[redacted]

గురువు గురించి అపవాదులు కల్పించడం గాని గురువుకు దూరం అవ్వటం గానీ జరగకూడదు.

E.g. వివేకానందుడు రామకృష్ణ పరమహంస పరీక్ష చేయటం (తల తాకట్టు పెట్టడం - శరణాగతి చేయటం )

స్వామికి మొర పెట్టుకుంటూ ఉండాలి. ఆచరించలేక పోయినా అలా చేయలేకపోతున్నందుకు స్వామికి ఎప్పుడూ చెబుతూ ఉండాలి.

- భక్తి భావము ఉండి లేకయో నీ దరి చేరితిమి - దయతో మమ్ము సద్గురునాథ చూడమంటిమి

పెంట బయట ఎక్కడో వేస్తాం కదా! ఇంట్లో పెట్టుకుంటే వాసన కదా! ఎలాగో నీ దరి చేరితిని, అంటే కొంచెం మంచి వాళ్ళమే పుణ్యం ఉన్నది అందువలన దయతో నీవు చెప్పినట్లు ఆచరించేటట్లు చెయ్యి స్వామీ, దయచూపు స్వామీ!

స్వామి అన్నిచోట్లా ఉన్నాడు. మన హృదయంలో కూడా ఉన్నాడు. ఆయనకి ఎప్పుడూ మొర పెట్టుకోవటమే. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవడం, ఒళ్ళు దగ్గర పెట్టుకోవటం!

[redacted]

ఈ సృష్టి అంతా ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్, పాజిట్రాన్ లె కదా! అలా ఆ చైతన్యం చేసేది స్మరించటం. రంగులగా ఉన్నది చూసినప్పుడు కూడా ఈ రకమైన ధ్యానమే చెయ్యాలి. అది భలేగా ఉంది కదా అని ఒళ్ళు దగ్గర పెట్టుకుని చూడాలి. ఈ విధంగా విశ్వ చైతన్యంతో తాదాత్మ్యం చెందాలి

- మాస్టారు సూర్య ప్రకాశ రావు గారితో నాకు అశుద్ధం ప్రక్కన భోజనం పెట్టినా తినెయ్యగలను అని చెప్పారు

అంటే విశ్వ చైతన్యంతో తాదాత్మ్యం చెందారు. మనం తినే ఆహారానికి వాసన ఎలానో కూడా అవి ఎలక్ట్రాన్ ప్రోటాన్ న్యూట్రాన్ లు. గొలగమూడి 40 వ రోజు ఆరాధనోత్సవం కి వచ్చినప్పుడు ఈత చాప (ముళ్ళది) మీద నిద్ర పోవటం అంటే ఇవి ముళ్ళు, శరీరం, బాధ అని కూడా తెలియట్లేదు. ఏది నిజం, మతం ఎందుకు గ్రంధాలు ఈ దృష్టితో చదవాలి.

**మధ్యాహ్నం ఆరతి తర్వాత**

- భక్తుని లక్షణాలు తెలుసుకోవాలి భక్తియోగం, దైవీ సంపద విభాగ యోగం ముందర తెలుసుకోవాలి, తరువాత ఆచరణ! చదవమని బాగా చెప్పారు సార్. By-heart చేయాలని చెప్పారు. అర్థం కాకపోయినా ఆచరించ లేకపోయినా స్వామిని ప్రార్థించాలి.

[redacted]

- **"చాపల్యం పోకపోతే వినకపోతే 100 జన్మల తర్వాత అయినా అక్కడే ఉంటాను"** ఒకటికి పది సార్లు చదవమని చెప్పారు.
- వెంకయ్య స్వామి, కంచి కామకోటి పీఠాధిపతి, సాయిబాబా వారు అత్యాశ్రమమును పాటిస్తారు. వీరికి ఎటువంటి నిబంధనలు ఉండవు. ఇది సన్యాశ్రమము పైన ఆశ్రమము.

## శ్రీ సార్ లెటర్లు

మన పరిధి ఎంత ? శ్రీ సార్ మాటల్లో

### 8.4) 01-08-2005 న లక్ష్మక్క గారికి: మనం భగవంతుని చేతిలో ఉపకరణాలము మాత్రమే.

గొలగమూడి,

1-8-2005

పూజ్య గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

**అమ్మ మనం ఏదైనా చెయ్యాలన్నా చేయలేము. చేయలేకుండా ఉండాలన్నా ఉండలేము.** ఉదాహరణకు నా కొమార్తె అప్పుడు రైల్వేలో షోలాపూర్ ప్రక్కన హుటిగీ అనే స్టేషన్ లో ఫార్మసిస్టుగా పనిచేస్తుంది. అప్పుడే స్టేట్ బ్యాంకులో ఉద్యోగానికి ట్రైనింగ్ కు తిరుపతి రమ్మని ఆర్డరు వచ్చింది. రైల్వే పెద్ద సంస్థ అని, స్టేట్ బ్యాంకు చిన్న సంస్థ అని, స్టేట్ బ్యాంకు లో చేర్చేందుకు నాకిష్టం

[redacted]


బ్యాంకులో ఉద్యోగం చేయించాలని.  గనుక ఆమె పనిచేసే గ్రామంలో ఆ ముందటి రోజు డాక్టరును చంపే ప్రయత్నం చేసారు. ఆ రోజు డాక్టరు లేకుండా ఉంటే మా అమ్మాయికి ఆ మర్యాద జరిగి ఉండేదే. అందుకని తెల్లవారి సామాను సర్దుకుని ఇంటికి రాబోతుంది. అదే సమయంలో నేను షిరిడీ పోవాలనే ప్రేరేపణ పెట్టడంతో బ్యాంక్ ఆర్డరు ఊరక చూపెట్టాలని తీసుకుపోయ్యాను. షిరిడీ పొయ్యే మార్గంలో హుటిగీ, కనుక అక్కడ దిగి ఆమెను చూచి షిరిడీ పోవాలని దిగాను. ఆమె సామాను సర్దుకుని రెడీగా వచ్చేందుకు సిద్ధంగా ఉంది. విషయం తెలుసుకుని షిరిడీ ప్రయాణం మానుకుని తెల్లవారి 10 గం.లకు తిరుపతి ట్రైనింగ్లో చేర్చాలని, వెంటనే హుటిగీ నుండి తిరుపతి వచ్చి ట్రైనింగ్ లో చేర్చాను. నా షిరిడీ ప్రయాణం పోయింది.

నేననుకొన్న షిరిడీ యాత్ర సాగలేదు. భగవంతుని నిర్ణయానుసారం ఆమె స్టేట్ బ్యాంకులో ఉద్యోగి అయింది. బ్యాంకు ఉద్యోగినే వివాహమాడి నెల్లూరులో కాపురమున్నారు.

**మనం ఒక పని చేసేందుకు, చేయకుండా ఉండేందుకు స్వేచ్ఛ లేనివారము. భగవంతుని చేతిలో ఉపకరణాలము మాత్రమే. ఇది తెలిసి దేనికీ చింత చేయకుండా హాయిగా నీ ఇష్టమొచ్చినట్లు నడుపు తండ్రీ అంటూ సంతోషంగా ఉంటే ఈ నాటకరంగంలో మన పాత్ర బాగా నటించిన వారమవుతాము.** అట్లాగాక అంతా నేనే చేస్తున్నాను, పిల్లలను చెడగొడుతున్నాను అనుకోవడం అవివేకం. చెడగొట్టడం, బాగుపరచడం









[redacted] మేనత్తగారింట్లో ఉంచితే బీడీలు త్రాగేది నేర్చుకుని, సాయిబులతో కుస్తీలు పట్టేది నేర్చుకొని చెప్పకుండా ఇంటికి వచ్చేసాడు. ఇక నన్ను చదువుకే నెల్లూరు పంపకూడదనుకొన్నారు. కాని రెండురోజులు పూర్తి నిరాహారదీక్ష చేసి చదువు కొరకు నెల్లూరు వెళ్లి B.Sc., B.Ed అయ్యాను. మనము ఏదీ చేయలేము, చేయకుండా ఉండలేము అంతా దైవమే చేస్తున్నాడు

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో,

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**మనము చేయవలసినది ఏమిటి ? శ్రీ సార్ మాటల్లో**

27-02-2000 న శ్రీమతి భవాని గారికి : సంపూర్ణ శరణాగతి చేస్తే భయం ఉండదు

గొలగమూడి

27-02-2000

పూజ్య గురు బంధు శ్రీమతి భవాని గారికి పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

**సంపూర్ణ శరణాగతి చేసిన వారికి ఎలాంటి భయం ఉండకూడదు. అలా**

[redacted]

**భయముంటే వారు సంపూర్ణ శరణాగతి చేయనట్లు లెక్క** అని పెద్దలు చెబుతున్నారు.

కోటానుకోట్ల చీమలకు, పురుగులకు అన్నం పెట్టే ఈశ్వరుడు మనుషులకు పెట్టడా? కనుక పరమేశ్వరుని సంపూర్ణంగా విశ్వసిస్తే భయమే ఉండదు. నేనందుకే మా మామ గారి నుండి గాని, మా అమ్మమ్మ గారి నుండి గాని ఒక్క నయా పైసా ఆశించకుండా మరీ మా అమ్మమ్మనయితే సంవత్సరాల తరబడి చాకాను. ఎందుకు? మా అమ్మమ్మను మా ఇంట్లో ఉంచుకుంటే మా అమ్మకు సంతోషం. మా అమ్మ సంతోషించడమే నాకు కావలసింది. లక్షల ఆస్థిని సంపాదించినా మా అమ్మకు చిల్లి గవ్వ నివ్వనన్న మా అన్నయ్యతో కూడా నాకెలాంటి బేధభావం లేదు. మా అమ్మ చివరి వరకూ నా దగ్గరుండి, నాకు భగవంతుడిచ్చినదే తినింది. ఇప్పుడు మా అన్నయ్య, అమ్మ అందరూ ప్రపంచ నాటక రంగం నుండి వెళ్ళిపోయారు. వాళ్ళేమి తీసుకు పోయారు – అసంతృప్తి మరియూ ఛండాలమైన సంస్కారములు వారితో పోయాయి.

**అలాంటి అసంతృప్తి, సంస్కారాలు నాకు రానేరావని నా నమ్మకం. ఎందుకు? శ్రీ స్వామి వారికి నేను సంపూర్ణముగా శరణాగతి చేశానని నాకు నమ్మకము.**

[redacted]

నీవుకూడా నీ బిడ్డలను భగవంతునకు అప్పగించు. వారికి, నీకు మేలు జరుగుతుంది. భగవంతునకు అప్పగించాక వారి పోషణ, పాలన ఆ బిడ్డల ఆయాలవలె చూడడమే మన విధి. వారి నిజమైన తల్లిదండ్రులు భగవంతుడు. నిజంగా మనందరి ఎడలా కూడా ఈ సత్యం వర్తిస్తుంది. కానీ మనం అజ్ఞానం వలన ఏవేవో ఆలోచనలలో మునిగి పోయి, గుండె బరువు చేసుకుంటాము. ఆ బరువు లేకుండా ఆయా వలె వర్తించడమే సాధనా ధ్యేయం. “దారం తెగిపోకుండా చూచుకుంటే ఎప్పుడూ మీ దగ్గరే ఉంటుండ్లాయ్యా” అన్నారు శ్రీ స్వామి వారు.

**బిడ్డల బాధ్యత ఆయా వలె కాక మమకారం, వ్యామోహంతో గుండె బరువు చేసుకుంటే దారం తెగినట్లు లెక్క. అంటే బాధ్యత శ్రీ స్వామి వారికి కాకుండా మనం మోయడమన్న మాట**. శ్రీ భరద్వాజ మాష్టారు అన్నారు. అమృత లేఖావళి అనే గ్రంథములో **“నీకు భయము, ఆందోళన ఉన్నాయంటే దానికి కారణం బాబా యందు అవిశ్వాసమే”. బాబా మనకు కావలసింది చేసి తీరుతారు అన్న విశ్వాసముంటే భయముండదు కదా.**

పెసల సుబ్బరామయ్య

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**

## కోరికలు అన్నీ సిద్ధించును గురుకృప కలిగిన:

కొన్ని రోజులు కొన్ని సంవత్సరాలైనా ట్రైనింగ్ ఈయమంటాడు. ఇది ఇది (మనసు) ఏమవుతుంది అంటే దాని ఇష్టం వచ్చినట్టు ఎట్టెట్టో పోతూ ఉంటుంది. అది కొన్ని జన్మలుగా ఆ సంస్కారం లేదు. కనుక చెప్పినా చెప్పకపోయినా ఆ టైంలో అంతర్ముఖం అయ్యే దానికి నువ్వు ట్రైనింగ్ ఇవ్వాలా. ఆ ట్రైనింగ్ ఇప్పుడు మనం చేసేటటువంటి హారతులు. ఆ మిష పెట్టుకుని అక్కడికి వస్తాము మనం. ఆ కొంచెంసేపు అయినా సరే ఆయన స్మరణలో ఉండే దానికి ప్రయత్నం చేస్తే, అలా చేస్తూ ఉంటే అలవాటు అవుతుంది కొన్నాళ్లకు. అలా చెయ్యకుండా ఉంటే మొహం మొత్తినట్లు ఉంటుంది, ఎట్టట్టునో పిచ్చిగా పోతూ ఉంటే! అందుకని నువ్వు ఎన్ని పనుల్లోనన్నా ఉండు, ఎక్కడైనా కూర్చుని ఆ నువ్వు పని చేసే చోటునే రెండు నిమిషాలు మూడు నిమిషాలు పనిని ఆపి ఆయనను స్మరించు. పనేమో ఆయన పనేనని చేస్తూ ఉంటాము. మన స్వంత పని అని చెయ్యము. కానీ ఆయన పనేనని చేస్తున్నా మనస్సు మాత్రం పని వెంబడ పోవాల. పని

[redacted]

వెంబడ పోకుంటె ఆ పని జరగదు. ఆ పనిని కూడా విత్ డ్రా చేసి నిలిపేసి కొంచెం సేపు ఆయన్ని స్మరించు అంతటా ఉంటే పరమాత్మను స్మరించు. నువ్వు రూపం పెట్టుకొని చూస్తే రెండవ క్లాసు. ఫస్ట్ క్లాస్ లోనే చేయాలి అంటే అంతా ఉండే పరమాత్మను స్మరించు. అది నీకు వీలు కాలా, నాకు రూప ధ్యానమే బాగుంది, రూపంలోనే పెట్టుకుని చూడు. అట్లా ప్రతిరోజూ కొంత సేపు చూస్తూ ఉంటే మనస్సు అహగాహన వచ్చి ఆ టైం వచ్చేతలికి అది ఆటోమేటిక్ గా పరుగులు తోలుతుందట, అంతర్ముఖం అయ్యేదానికి. అట్లా అంతర్ముఖం చేసేది కనుక బాగా నేర్పించినట్లు అయితే నువ్వు పొమ్మన్నా కూడా అది ఎక్కడకూ పోదు. గమ్మున కూర్చుంటుంది అక్కడ. అది ఎప్పుడయ్యా అలా కూర్చుంటుంది అంటే ఆయన కృప కలిగినప్పుడు. ఆయన దానికి మంత్రం వేస్తాడు. ఏం చెప్తాడో మనకు తెలియదు ఆయన సంకల్పం. ఈ మనస్సు నిలిచి పోవాలా అంటే గమ్మున నిలిచి పోతుంది అంతే! ఇక మరలా దానికి వేరే చలనమే ఉండదు. అంటే మూడు సంవత్సరాలు నేను తంటాలు పడ్డా, మూడు సంవత్సరాలు తంటాలు పడిన తర్వాత ఆయనకు కృప కలిగింది. కృప కలిగింది మనకి టైమే తెలియదు

[redacted]

కూర్చుంటె! అట్లనె కూర్చొని ఉండటమె! అంటె మూడు సంవత్సరాలు మనకు అలివి కానటువంటి మనస్సు ఆ రోజు అలివయ్యింది. అది మనకు అలివయ్యిందని కాదు ఆయన దయ వల్ల అది అలివయ్యింది. అట్లా ఎప్పుడయ్యా అంటే మూడు సంవత్సరాలు పట్టు విడవకుండా చేసినందుకు అయ్యిందని మాట! మూడు సంవత్సరాలు కూడా మనమిష్ట మొచ్చినట్లు చేస్తూ వస్తే ఈ రోజు ఏడున్నరకి రేపు ఏడుకి ఇంకొక రోజు ఇంకొక టయానికి అది అలివై ఉండదు. మనము గట్టి పట్టుదలతో మూడు సంవత్సరాలు దాన్ని వేధించ బట్టి రాక రాక ఆయన కృప కలిగింది, వీడు వదిలి పెట్టేటట్టు లేడు అని. అప్పుడు ఆయన స్వస్థత చేకూర్చాడు. ఎక్కడ పెడితే ఆడనే ఇకన టైమే తెలియదు. అట్లా కొన్ని నెలలు గడిచినాయి. నాలుగు ఐదు నెలలు గడిచిపోయింది అట్టనే! **కనుక ప్రతి వాడికీ కూడా పట్టుదలగా ఎన్ని పనులో ఉంటాయి! నాకు అది పోతే బుడ్డ మునిగి పోతుందని. మన aim ఆ బుడ్డ మునిగిపోయేటటువంటి పని కాదు! మనకు మనం పెట్టుకున్నటువంటి రేంజ్, పెట్టుకున్నాటి వంటి ఆశయం అది కాదు. ఈ పనులు తుంగలోకి పోయినా గురు కృప పొందాలా! గురు కృప కానీ ఉండినట్లైతే కోరికలన్నీ సిద్ధించును. కాబట్టి ఎన్ని సిద్ధించిన ఎన్ని సిద్ధించక పోయినా గురు కృప పొందటం ఒకటే మన యొక్క ధ్యేయము!**

[redacted]

గురుకృప పొందనప్పుడు ఎన్ని ఎన్ని ఉన్నా కాని కేవలము పిల్లకాయల ఆటే! ఏదో ఉంటాయి మోటార్ సైకిళ్లు ఉంటాయి, కావాలంటే కార్లు ఉంటాయి. ఇంకేదైనా ఉంటాయి. ఇంకేదైనా ఉంటాయి. ఎన్ని ఉండినా అదంతా పిల్లకాయలు ఆడుకునే ఆట లాంటిదే, కానీ బొమ్మలాట! అసలది కాదు. గురుకృప కలిగినట్లైతే లేనిది ఉండదు. లేదంటే వీడికి గురుకృప కలిగే సమయం వచ్చిందంటే ఫలానిది కావాలనేదే ఉండదు. ఆనందంగా ఉండగలుగుతాడు. అట్లాంటి ఆనందాన్ని నీవు అనుభవించాలంటే ఏమీ లేకుండా ఆనందాన్ని అనుభవించటం. అన్నీ పెట్టుకొని మెంటల్ టార్చర్ ని అనుభవించటం కాదు. ఇప్పుడు అన్నీ ఉండేవాళ్ళకి మెంటల్ టార్చరే! ఏమీ లేదు మట్టి గడ్డలు, లోకం దృష్టిలో మాత్రం వాడికి కార్లు ఉన్నాయి రా, వాడికి మిద్దెలు ఉన్నాయి రా, అనుకుంటారు కానీ వాడు పడే చిత్రహింస ఎవరికీ తెలియదు. ఏమీ లేకుండా ఉంటే మాత్రం హాయిగా ఉంటాడు వీడు. ఏమీ లేకుండా ఎట్లా ఉంటుంది అయ్యా హాయి! అంటే ఉంటుందది హాయిగా. ఎట్లా ఉంటుందో! అది అనుభవిస్తే తెలుస్తది ఆ హాయి ఎట్లా ఉండేది. **మనస్సు వేరే వాటి మీదికి పోతే కదా! మనసు వేరే వాటిని ఆలోచిస్తూ ఉంటే అప్పుడు వీడికి ఏదైనా కావలసి వస్తుంది. మనసు వేరే**

[redacted]

కనుక మనం పట్టుదలగా కనీసం ఆరతి కి వచ్చి కూర్చోటం అనేది పట్టుదలగా చేస్తూ ఉంటే అప్పుడు ఏ రోజుకో ఒక తూరి మనల్ని అనుగ్రహిస్తారు తప్పకుండా!

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై

జై గురుదేవ దత్త

## మహాత్ముల వాక్యాలు

**శ్రీ సుబ్బరామయ్య సార్ సందేశం:**

అసలు బాబాను నీవు పట్టుకున్నావని అనుకుంటున్నావు గాని (అది వట్టిదే !) పట్టుకోవడమంటే హారతులు, సత్సంగాలు మాత్రమేనా? కష్టాలలో మనసు బాధ పడకుండా ఈ కష్టాల ద్వారా మన గత కర్మలు కడిగేస్తున్నారు అని తలచి నిశ్చింతగా ఉండటమే! సర్వస్య శరణాగతి చేసి మనసులో బాధ లేకుండా ఉండటం నేర్చుకోండి. కష్టాలలోను, సుఖాలలోను సములై సర్వత్రా భగవంతుణ్ణి చూడాలనే భగవద్గీతాది గ్రంథాలన్నీ చెప్పేది.


(శరణాగతి లో) మన ఇష్టాఇష్టాలు లేకుండా (ఇష్టాఇష్టాలు ప్రకారం కాకుండా) వారు నడిపించినట్లే నడవగలుగుతాము. అయితే ఆ బాట కష్టంగా ఉంటుంది. ఎందుకని? మనకు ఇష్టాఇష్టాలు పోలేదు కనుక.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

వెంటపడుతూ మనలను నడిపిస్తుంటారు. కనుక ఇష్టాయిష్టాలు వదలి వారు నడిపించినట్లు ఆడుతుంటే వారికీ శ్రమ ఉండదు మనకు కష్టం ఉండదు. అదే అన్నమయ్య పాడిన పాట. ఓ దేవాదిదేవా మా ఆటపాటలతో మిమ్ము మెప్పించవలేనే గానీ మోక్షమిమ్మని మిమ్మడగ తగదు.

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**

🙏